అనువాదం

# సరదాగా కాసేపు


**గబ్బిట కృష్ణమోహన్**

ధర: 100 రూపాయలు,

పేజీలు: 196

ప్రతులకు: విశాలాంధ్ర బుక్ హౌస్ బ్రాంచీలు

**ని**జంగానే గబ్బిట కృష్ణమూర్తి అనువాదంలో ఆరితేరిపోయారు. అందుకే యదాతథంగా కాకుండా వుడ్‌హౌస్ రచనల్ని అనుసృజన చేసి మనకందిస్తున్నారు. ఆ పరంపరలోనే వుడ్‌హౌస్ పది కథల్ని మనకందించారు ఈ 'సరదాగా కాసేపు'లో. ఇందులో కథలు చదువుతూంటే పాత్రలన్నీ కోస్తాజిల్లాల్లోనివే అని అచ్చంగా మనం నమ్మి తీరుతాం. ఎక్కడా అనువాదం వాసన కనిపించదందులో. సునిశితమైన హాస్యం తెలిసిన వారికి వుడ్‌హౌస్ గుర్తుకొస్తారు. మచ్చుకు The Truth about george (Meet Mr Mulliner) సత్తి రాజు నత్తి నివారణ పేరుతో అనుసృజించారు. సుజనకి ఐ లవ్ యూ చెప్పాలనుకునే భాగోతుల సత్తిరాజు అనే బిడియస్తుడికి వైద్యుడు ఎలాంటి చిట్కా చెప్పి నత్తి పోగొట్టాడో, వైద్యుని చిట్కా పాటించడానికి సదరు సత్తిరాజు ఎన్ని తిప్పలు పడ్డాడో, పొలాలకు అడ్డంపడి పరిగెత్తి పరిగెత్తి ఎలా ఇంటికి చేరుకున్నాడో కథ చదవాల్సిందే. 'ఇప్పుడు నా హృదయం మంగళగిరి దేవాలయపు ఎత్తైన గోపుర శిఖరాగ్రం మీద కూచున్న పక్షి పిలుపులా ఎలుగెత్తి చాటి చెబుతోం'దనే ఉపమలు నేటివిటీని తలపిస్తాయి.



జగన్నాథశర్మ (ముందుమాటలో) గారు చెప్పినట్లు రచయితకు వుడ్‌హౌస్ పూనకం పూనాడనిపిస్తుంది. 'ఆయనే ఈయన'లో పరకాయ ప్రవేశం చేసి మన ఇంగువగుడ్డ చేతికి కట్టుకుని తన కథల్ని తిరగరాశాడనిపిస్తుంది. పానశాలే ప్రధానకేంద్రంగా భాగోతుల సూతరాజు (సూత్రధారిగా), బేరర్ నారాయణ పాత్రలు మనకు కథల్లో కనిపిస్తాయి. నవ్వే పరమార్థంగా సాగే ఈ కథలు చదువుతుంటే తక్కువ ఖర్చుతో ఆంగ్ల రచయిత కథల్ని మాతృభాషలో మనదైన నేటివిటీలో చదువుకోగలుగుతున్నామనే సంతృప్తి, అంతకు మించి , నాలుగు రకాలైన నవ్వులు వెల్లివిరుస్తాయి.

–రామరాజభూషణుడు

# క్షయపాత్ర

కవిత్వం

పేజీలు: 219

/o తుమ్మల వీర

)మండలం,

ూరుజిల్లా

మాజిక, రాజకీయ,

జా సమస్యలపై

ువ కవయిత్రి అభిలాష

చ్చ తెలుగు కవితలతో

రడా ఝుళిపించారు.

48 పేజీల్లో కవితలు,

1 పేజీల్లో అభిభాషణలను

డించారు.

# మా నాన్న

నివాళి

అవిజ బాలీశ్వరరెడ్డి

ధర: అమూల్యం

పేజీలు: 138

ప్రతులకు: 94405 03071



కర్నూలు జిల్లా పర్ల పల్లెతో, జనంతో పెనవేసుకుపోయిన బాలీశ్వరరెడ్డి విశిష్ట వ్యక్తిత్వానికి స్మృత్యంజలి ఘటిస్తూ కన్నబిడ్డలు ఉడతాభక్తిగా సమర్పించిన పుస్తకమిది.